జేఈఈ మెయిన్స్-2025లో 'షైన్' ప్రభంజనం

శ్రీమహేష్, జీ వికాస్, సీహెచ్ శ్రీతన్

హనుమకొండ, ఏప్రిల్ 19 : జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో 98.67 పర్సంటేజీ సాధించడంతోపాటు కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు వచ్చాయని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పీ రాజేంద్రకుమార్, మూగుల రమేశ్ సంయుక్తంగా తెలిపారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను సైతం ఆణిముత్యాలుగా తయారు చేశామని తెలిపారు. జాతీయ స్థాయిలో పర్సెంటేజీ సాధించిన పీ శ్రీమహేష్ (98.67 పర్సంటేజీ), జీ వికాస్ (98.59), సీహెచ్ శ్రీతన్ (96.04)ను అభినందించారు. వీరితో పాటు 29 మంది విద్యార్థులు 90శాతం పర్సంటేజీకి పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడంతో ఈ విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటీ కో ఆర్డినేటర్ రమేశ్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో 'రెజోనెన్స్' విజయకేతనం

విజయకేతనం చూపిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

హనుమకొండ, ఏప్రిల్ 19 : జాతీయ స్థాయి పోటీ పరీక్ష జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ బ్రాంచ్ అద్భుత విజయాలను నమోదు చేసి, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నంబర్‌వన్ జేఈఈ కోచింగ్ కళాశాలగా నిలిచిందని విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి అన్నారు. ఈసారి 11 మంది విద్యార్థులు 99పైగా పర్సంటేజీ సాధించగా, 64 మంది విద్యార్థులు 95పైగా, 161 మంది విద్యార్థులు 90 పైన పర్సంటేజీ సాధించారన్నారు. జాతీయ స్థాయిలో ఏఐఆర్ 13, 236, 306, 949, 988 ర్యాంకులను కైవశం చేసుకున్నారని తెలిపారు. ఇకపై కూడా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో వరంగల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించాలని, ప్రపంచ స్థాయి విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆశీస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఏ నంది (100 పర్సంటేజీ), ఎం చరణ్ తేజ (99.89), సీహెచ్ సాయిదత్త (99.77), బీ శ్రీహర్ష (99.69), బీ వెంకట్ జశ్వంత్ (99.66), జీ అనిరుధ్ (99.64), ఎండీ రహమాన్ (99.58), కే శిత్తిజ్ (99.56), వీ సాయికౌశిక్ (99.48), వీవీ ఫణి హర్షిత్ (99.26), వీ రాజశేఖర్ (99. 25 పర్సంటేజీ) సాధించారని తెలిపారు. రెజోనెన్స్ డైరెక్టర్లు లెక్కల మహేందర్‌రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సీఏవో లెక్కల రమ్యారెడ్డి, అకాడమిక్ డీన్ గోపాలరావు పాల్గొన్నారు.

కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన

తెలంగాణ గీతాలాపన చేస్తున్న కలెక్టర్, అధికారులు

చిన్నగూడూరు, ఏప్రిల్ 19: మండలంలోని ఉగ్గంపల్లి రైతు వేదికలో శనివారం భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తెలంగాణ గీతాలాపన చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యలను తహసీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, కమిషన్ తదితర స్థాయిల్లో పరిష్కరిస్తారని తెలిపారు. అంతకుముందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి, ఆర్డీఓ గణేశ్, డీఎస్ఓ ప్రేమ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారిని కృష్ణవేణి, తహసీల్దార్ మహబూబ్‌అలీ ఉన్నారు.

అప్లయ్.. అప్లయ్.. నో రిప్లై!

- కాంగ్రెస్ పాలనలో పథకాలకు దరఖాస్తులు తప్ప స్పందన లేదు
- బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి
- కొత్తగూడ, కోమట్లగూడెంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ల ఆవిష్కరణ

గంగారం: పోస్టర్ ఆవిష్కరిస్తున్న పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి

కొత్తగూడ, ఏప్రిల్ 19: 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలను ఆ పథకానికి, ఈ పథకానికి అప్లయ్, అప్లయ్ అంటోంది తప్పా నో రిప్లయి' అని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ఎద్దేవా చేశారు. పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అమాయక ప్రజలను జిరాక్స్ సెంటర్ల వెంట తిప్పుతున్నారే తప్పా ఇప్పటివరకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈనెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రామప్ప లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాలకు నీరందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. అలాంటిది పాకాల వచ్చిన నీళ్లను కొత్తగూడ, గంగారం మండలాలకు మళ్లించి తాగు, సాగునీరు కల్పించాల్సి మంత్రి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో అడగకుండానే కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్స్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం హామీలు ఇచ్చి అమలు చేయలేక చేతులెత్తేసిందని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముబోయిన వేణు, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, వీరన్న, నెహ్రూనాయక్, ఢిల్లీ మోహన్‌రావు, సురేష్, భూపతి తిరుపతి, సాయికిరణ్, రమేశ్, సంతోషరాణి, పార్టీ గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య పాల్గొన్నారు.

సమస్యలపై ఐక్యంగా పోరాటం చేద్దాం

గంగారం: ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. మండలంలోని కోమట్లగూడెంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆమెకు స్థానిక మహిళలు పలు సమస్యలను వివరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు మక్కజొన్న పంట నాశనం కాగా వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయలేదని, మంచినీళ్లు సమస్యతోపాటు ఉపాధి హామీ పనులు చేసినా డబ్బులు రావడం లేదని తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల సమస్యలపై పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈనెల 27 హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈర్ప సూరయ్య, పార్టీ నాయకులు చెన్నూరి వెంకన్న, పాపయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి జనగాం రవి, గొగ్గల లక్ష్మయ్య, సతీష్ పాల్గొన్నారు.

దయా గుణమున్న సీతక్కకు కానరాలేదా?

కొత్తగూడ: వైద్యుల నిర్లక్ష్యం వల్లే ములుగు ఆస్పత్రిలో పసికందు మృతిచెందిందని ర్యాలీలో పాల్గొన్న మంత్రులకు శిశువు మృతదేహాన్ని చూపిస్తూ బాధితులు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడు లేరని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి విమర్శించారు. దయాగుణం గల సీతక్కనని చెప్పుకునే మంత్రికి ఈ ఘటన కానరాలేదా? అంటూ ప్రశ్నించారు. మంత్రి కొడుకు అధికారిక కార్యక్రమంలో ఏ హోదాతో పాల్గొంటున్నాడని ప్రశ్నించారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

డోర్నకల్, ఏప్రిల్ 19: మున్సిపాలిటీ పరిధి సిగ్నల్‌తండా 4వ వార్డు మాజీ కౌన్సిలర్ జర్పుల వీరన్న(37) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎస్సీ, బీసీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తేజావత్ రమేశ్ అన్న తేజావత్ రవి(40) ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ కౌన్సిలర్ పోటు జానార్థన్, బీఆర్ఎస్ నాయకులు మాన్యా పాట్కి, కొత్త వీరన్న, కాల యశోధర్ జైన్, చంటి, గౌస్, కందుల మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల వినూత్న ప్రచారం

ప్రచారంలో నాట్యం చేస్తున్న విద్యార్థులు

తొర్రూరు, ఏప్రిల్ 19: మండలంలోని మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంతో వినూత్న ప్రచారం నిర్వహించారు. విద్యార్థులు శనివారం పాటలు పాడుతూ, నాట్యం చేస్తూ ఇంటింటా ప్రచారంలో కరపత్రాలు పంచారు. హెచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు బాలు, కృష్ణ, సోమేశ్వర్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థులు

కురవి, ఏప్రిల్ 19: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ ఆఫ్ ఎక్సలెంట్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ లాలు శనివారం తెలిపారు. కాలేజీకి చెందిన బి.వినీత (85.65 పర్సంటేజీ), దీపిక(59.46), జి.సోనియా(57.84), బి.సింధు (54.93), కె.ప్రియదర్శిని (52.37) జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అర్హత సాధించారు. విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

ప్రైవేట్ పనులకు జీపీ ట్రాక్టర్

కార్యదర్శిపై ఎంపీడీవోకు ఫిర్యాదు

నెల్లికుదురు, ఏప్రిల్ 19: మండలంలోని రాజులకొత్తపల్లి జీపీ ట్రాక్టర్ వ్యక్తిగత అవసరాలకు కొందరు నాయకులు ప్రైవేట్ పనులకు వినియోగిస్తున్నారని గ్రామస్తుడు కొండ సంపత్‌రెడ్డి ఆరోపించారు. ఈమేరకు జీపీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని శనివారం ఎంపీడీవో బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణ కోసం ఉన్న జీపీ ట్రాక్టర్‌ను గ్రామంలో నాయకుల సొంత పనులకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసముద్రానికి ఫైర్‌స్టేషన్ మంజూరు

కేసముద్రం, ఏప్రిల్ 19: కేసముద్రం మండలానికి అగ్నిమాపక కేంద్రం మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో పనిచేయడానికి 17 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించనున్నట్లు జీవోలో పొందుపరుచారు. కేసముద్రం మండలంలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే నెక్కొండ, మహబూబాబాద్ నుంచి ఫైరింజిన్లు వచ్చే వరకు తీవ్ర నష్టం జరుగుతోంది. దీంతో కేసముద్రంలో అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేస్తూ జీవోను విడుదల చేసింది.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

మరిపెడ, ఏప్రిల్ 19: ఓ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం రామన్నగూడెంకు చెందిన వెంకన్న, స్వరూప దంపతుల కొడుకు కార్తీక్(14) మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుతున్నాడు. ఉపాధ్యాయురాలు మందలించడంతో మనస్తాపానికి గురై పురుగులమందు తాగాడు. తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు సమాచారం చెప్పడంతో 108లో మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్య యత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

భూ తగాదాలో దాడి.. ఒకరికి గాయాలు

గాయపడిన నరేశ్

కురవి, ఏప్రిల్ 19: భూ తగాదాలో శనివారం బలపాల శివా రు లింగ్యా(బి) తండాలో మాలోత్ నరేష్‌ను అత డి బంధువు మాలోత్ మోహన్‌తోపాటు మరికొందరు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. వివరాలిలా ఉన్నాయి. తండాలో మాలోత్ భోజ్య, మాలోత్ దల్సింగ్, మాలోత్ తేజ్యా అన్నదమ్ములు. వీరి మధ్య పొత్తుల భూమి విషయంలో తగాదా ఉంది. ఈ క్రమంలో శనివారం మాలోత్ దల్సింగ్ కొడుకు మోహన్ భూమిలో రాళ్లు తీసే క్రమంలో రాళ్లను ఎందుకు తీస్తున్నావని మాలోత్ మోహన్, దల్సింగ్, మాలోత్ సక్కు, కవిత, సుగుణ కలిసి నరేశ్‌ను చితకబాదారు. తలకు, మెడకు, చేతులకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. కురవి ఎస్సై గండ్రాతి సతీష్‌ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, ఏప్రిల్ 19: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన రాజేశ్, మధు కారులో పెద్దముప్పారం వెళ్తుండగా రేఖ్యతండా సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ తగటడంతో కారు పక్కనున్న చెట్టుకు ఢీకొంది. దీంతో కారు ధ్వంసమై రాజేశ్‌కు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు.

జడ్పీహెచ్ఎస్‌లో సావనీర్ ఆవిష్కరణ

డోర్నకల్, ఏప్రిల్ 19: మండలంలోని మన్నెగూడెం జడ్పీహెచ్ఎస్‌లో ఏ లిటరరీ లాంటర్న్ ఇన్ వండర్ ల్యాండ్ పేరుతో రూపొందించిన సావనీర్‌ను డీఈవో రవీందర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సావనీర్ రూపొందించడంపై అభినందనీయమన్నారు. ఎంఈవోలు అంగోత్ లక్ష్మా, లచ్చిరాం, హెచ్ఎం విత్తనాల సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాందరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, గ్రామస్తులు సీతారాంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడికాయలు పంపిణీ

పంపిణీ చేస్తున్న గంజి శ్రీనివాస్‌రెడ్డి

ఇనుగుర్తి, ఏప్రిల్ 19: మండల కేంద్రానికి చెందిన గంజి శ్రీనివాస్‌రెడ్డి తన తల్లి గంజి ఉపేంద్రమ్మ పేరుతో ఏర్పాటు చేసిన స్మృతి వనంలోని మామిడి చెట్టు కాయలను శనివారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. రూ.10వేల విలువైన సుమారు 3వేల మామిడి కాయలను గ్రామస్తులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య అన్నారు. శనివారం ఆర్డీవో కృష్ణవేణిని వినతిపత్రం అందజేశారు. పట్టణ శివారులోని కురవి రోడ్‌లో ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడెసెలు వేసుకుని మూడేళ్లుగా నివసిస్తున్నారని తెలిపారు. వారికి వెంటనే స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు రాజమౌళి, సీతారాం, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లా జడ్జిగా అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : జిల్లా కోర్టు నూతన జడ్జిగా మహమ్మద్ అబ్దుల్ రఫీ నియమితులయ్యారు. గతంలో జిల్లా కోర్ట్ ఇన్‌చార్జిగా జడ్జిగా రవీంద్రశర్మ విధులు నిర్వర్తిం చారు. ఆయనకు జనగామ జిల్లా పూర్తి బాధ్యత లు అప్పగించారు. ఆయన స్థానంలో నారాయ ణపేట జిల్లా జడ్జిగా ఉన్న మహమ్మద్ అబ్దుల్ రఫీని సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా జడ్జిగా నియమిస్తూ హైకోర్ట్ ఉత్తర్వులు జారీ చేసింది.

నేటి నుంచి ఓపెన్ పరీక్షలు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : జిల్లాలో ఈనెల 20 నుంచి ఓపెన్ ఇంటర్మీడియట్, టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈఓ రవీందర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో నాలుగు, తొర్రూరులో రెండు పరీక్ష కేంద్రాలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం ఇంటర్మీడియట్ 708 మంది, టెన్త్‌లో 485 మంది పరీక్ష హాజరవుతారని తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దంతాలపల్లి, ఏప్రిల్ 19: పెండింగ్‌లో వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్‌రామ్‌కు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తమకు పేస్కేల్ వర్తింపజేసి, కనీస వేతనం రూ.25వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు రంజిత్‌కుమార్, వెంకన్న, సత్తయ్య, వెంకన్న, జగన్, నాగయ్య, మధు పాల్గొన్నారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న యూత్ అధ్యక్షుడు హరిష్‌యాదవ్

పెద్దవంగర, ఏప్రిల్ 19: ఈనెల 21న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీశ్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యూత్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బబ్బురి శ్రీకాంత్ గౌడ్ సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 100కు పైగా కంపెనీలు 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ, డిప్లొమా చదివిన వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 99498 10739, 9959313959 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసాని రామ్మూర్తి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు మహంకాళి దయాకర్, యూత్ నాయకులు వెలిశాల శ్యామ్, నిమ్మల కార్తీక్ పాల్గొన్నారు.

డాక్టర్లు సమయపాలన పాటించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు సమయపాలన పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రమీలరావు ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీలరావు మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో అన్ని పరీక్షలు చేయాలని, పీహెచ్‌సీ, పల్లె దవాఖానాల నుంచి వచ్చిన శాంపిల్స్‌ను పరిశీలించారు. అనురాధ, జ్యోతి రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, భవాని, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి మృతి

బాబు (ఫైల్)

దంతాలపల్లి, ఏప్రిల్ 19: మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని ఒకరు మృతిచెందిన ఘటన మండలంలో జరిగింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేములపల్లికి చెందిన ఎనగందుల బాబు(34) భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. బాబు మద్యానికి బానిసై డబ్బుల కోసం భార్యతో తరుచూ గొడవ పడేవాడు. నాలుగు రోజుల క్రితం కూడా గొడవ పడి వేములపల్లికి వచ్చాడు. శనివారం తెల్లవారుజామున ఇంటిముందున్న చెట్టుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వడదెబ్బ తో మేకల కాపరి..

ఐలయ్య (ఫైల్)

ఇనుగుర్తి, ఏప్రిల్ 19: మండలంలోని చిన్ననాగారానికి చెందిన మేకలకాపరి బత్తిపట్ల ఐలయ్య యాదవ్(48) వడదెబ్బకు గురై శనివారం మృతిచెందాడు. రోజూ మాదిరిగానే శుక్రవారం మేకలు మేపుకొని ఇంటికి వచ్చి తీవ్ర వాంతులు, విరేచనాలు చేసుకున్నాడని, తొర్రూరులోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సంక్షేమ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 19 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంక్షేమ రంగాన్ని విస్మరించిందని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి గాదే లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పట్టణంలో భవన నిర్మాణ సంఘం జిల్లా మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 50ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ.3వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. బీ అజయ్‌సారథి, రేష పల్లి నవీన్, మంద శంకర్, శ్రావణ్, ప్రవీణ్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

స్నేహితుడి కూతురి పెళ్లికి రూ.56వేల ఆర్థికసాయం



వివాహానికి హాజరైన పూర్వ విద్యార్థులు

కురవి, ఏప్రిల్ 19: మండలంలోని మోద్గుల గూడెం జడ్పీ హైస్కూల్‌లో 2000-2001లో ఎస్సెస్సీ చదువుకున్న స్నేహితులు తోటి స్నేహితుడి బిడ్డ పెళ్లికి రూ.56 వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. హైస్కూల్‌లో చదువుకున్న బేగావత్ తండాకు చెందిన బేగావత్ బాలాజీ ఆరేళ్ల క్రితం మృతిచెందాడు. అతడి కుమార్తె స్వాతి పెళ్లి తండాలో శనివారం జరిగింది. పూర్వ స్నేహితులందరూ వాట్సాప్ గ్రూపు ద్వారా తెలుసుకుని పెళ్లికి హాజరయ్యారు. రూ.56వేలను సమకూర్చుకొని స్నేహితుడి కుమార్తెకు అందించారు.

లారీ, బస్సు ఢీకొని ప్రయాణికుడికి గాయాలు

డోర్నకల్, ఏప్రిల్ 19: లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో బస్సులోని ప్రయాణికుడికి గాయాలైన ఘటన మన్నెగూడెం వద్ద శనివారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. విజయవాడకు చెందిన యేసు ఖమ్మం నుంచి ఆర్టీసీ బస్సులో మహబూబాబాద్ బయల్దేరాడు. మన్నెగూడెం వద్ద ఖమ్మం వైపు గ్రానైట్ రాయి లోడ్‌తో వెళ్తున్న లారీ వేగంగా ఢీకొంది. ఈ క్రమంలో బస్సు సైడ్ అద్దం పగిలిపోగా డ్రైవర్ వెనుక సీటులో కూర్చున్న యేసు నుదుటికి తగిలి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని విచారణ చేపట్టారు.

లక్ష్మీ థియేటర్‌లో ఫైర్ మాక్‌డ్రిల్

మరిపెడ, ఏప్రిల్ 19: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు పురపాలక సంఘం పరిధిలోని లక్ష్మి థియేటర్‌లో అగ్ని ప్రమాదం సంభవిస్తే మంటలను ఏవిధంగా ఆర్పేయాలో మాక్‌డ్రిల్ చేసి అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్‌వో వీరాశ్యామ్, యాకుబ్‌పాషా, రాజు, బాసు, బాబు పాల్గొన్నారు.

ఆత్మ చైర్మన్ సుధాకర్‌రెడ్డికి సన్మానం

కురవి, ఏప్రిల్ 19: మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డిని శనివారం కురవి సీపీఐ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ సన్మానించారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అభినందించారు.

జొన్న చేను మేసిందని ఆవుపై గొడ్డలితో దాడి

ఆవు, (ఇన్‌సెట్‌లో) గొడ్డలి గాయం

కురవి, ఏప్రిల్ 19: జొన్న చేనులో మేసిందని ఆవుపై ఓ వ్యక్తి గొడ్డలితో దాడికి పాల్పడిన ఘటన శనివారం వెలుగుచూసింది